డిజిటల్ మీడియాదే భవిష్యత్తు

సమావేశంలో మాట్లాడుతున్న మాడభూషి శ్రీధర్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 : ప్రసార మాధ్యమాల్లో డిజిటల్ మీడియాకే భవిష్యత్తు ఉంటుందని కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ ఆన్‌లైన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో 'ఆన్‌లైన్ జర్నలిజం.. భవిష్యత్తు.. సవాళ్లు' అంశంపై టీయూఓడబ్ల్యూజే అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో డిజిటల్ మీడియా పార్టీలపై తీవ్ర ప్రభావం చూపాయన్నారు. డిజిటల్ మీడియాకు డాటా, ఐటీ చట్టం వర్తిస్తుందన్నారు. దేశంలో రాజకీయ స్వరూపాన్ని మార్చగల శక్తి డిజిటల్ మీడియా సొంతమన్నారు. ఆన్‌లైన్ జర్నలిస్టులు, డిజిటల్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు రాజకీయాలే కారణమవుతున్నదని తెలిపారు. ప్రజల గొంతుకగా నిలిచి ప్రశ్నిస్తూనే ఉండాలని, అప్పుడే డిజిటల్ మీడియా మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఫోర్త్ ఎస్టేట్ వైఫల్యాల వల్ల ఫిఫ్త్ ఎస్టేట్ పుట్టుకొచ్చిందని అభిప్రాయపడ్డారు. డిజిటల్ మీడియా దేశాన్ని రక్షిస్తుందని, మరింత బలాన్ని సంతరించుకుంటే దేశం బాగుపడుతుందన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జె. పూర్ణచందర్ రావు, ప్రొఫెసర్ ఖాసీం, తెలంగాణ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పల్లె రవికుమార్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, రమణ, సీనియర్ జర్నలిస్టులు తెలంగాణ విఠల్, ప్రేమ మాలిని, కోనేరు రూపావని, యోగి, భద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

కమలాపురి కాలనీలో అధికారులతో కలిసి రోడ్లను పరిశీలిస్తున్న జడ్సీ ఉపేందర్, ఎమ్మెల్సీ రహమత్‌బేగ్

జూబ్లీహిల్స్,సెప్టెంబర్13 : ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ కమలాపురి కాలనీలో ఎమ్మెల్సీ రహమత్ బేగ్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో డీసీ జాకియా సుల్తానా, ఈఈ రాజ్ కుమార్, ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్, డీపీఓ వెంకటకిషన్‌రావు, యూబీడీ మేనేజర్ యూసుఫ్ పాషా, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

అణచివేయాలని చూస్తే ఉప్పెనలా ఉద్యమిస్తాం

కార్పొరేటర్ దేదీప్యను ఆమె నివాస గృహంలో హౌస్ అరెస్ట్ చేసిన మధురానగర్ పోలీసులు

వెంగళరావునగర్ : అణచివేయాలని చూస్తే ఉప్పెనలా ఉద్యమిస్తామని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య అన్నారు. శుక్రవారం మధురానగర్‌లో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యను ఆమె నివాసంలో మధురానగర్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ముసుగులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియంతలా ప్రవర్తిస్తున్నారని..అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్‌కు కొత్త కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను, అరాచకాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దౌర్జన్యంగా దాడులకు పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని పోలీసులను ఆశ్రయిస్తే దాడికి గురైన బాధితులను నిర్బంధించిన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ అన్నారు. ప్రజా పాలన అందిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను గంటల తరబడి వ్యాన్‌లలో తిప్పి అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లలో కూర్చోబెట్టడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. శుక్రవారం ఫిలింనగర్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేసిన అనంతరం కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల విషయంలోనే ఈ విధంగా వ్యవహరిస్తే సాధారణ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. పార్టీ వీడేదిలేదని చెబుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పోలీస్ స్టేషన్‌లో ఉంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు దానం నాగేందర్, రంజిత్ రెడ్డి తదితరులు వెళ్లి కలవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు.

శంషాబాద్ రూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీతో పాటు ఆయన అనుచరుల తీరుపై ఆందోళన చేస్తారనే అలోచనతో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ఉదయం అరెస్టు చేశారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బూర్కుంట సతీశ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ.. తెలంగాణలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. అరికెపూడి గాంధీ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ దంపతులు జయమ్మశ్రీనివాస్‌లను హౌస్ అరెస్టు చేశారు. మున్సిపాలిటీలో పలువురు బీఆర్ఎస్ నాయకులకు అరెస్టు చేశారు.

హౌస్ అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులతో మాట్లాడుతున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బూర్కుంట సతీశ్‌ను నర్కూడ గ్రామంలోని తన ఇంటి వద్ద హౌస్ అరెస్టు చేస్తున్న పోలీసులు

మృత శిశువుల జనన రేటు తగ్గించడమే భవిష్యత్ లక్ష్యం

- స్టిల్ బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ నీలం అగర్వాల్

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ నీలం అగర్వాల్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 : మృత శిశువుల జనన రేటు తగ్గించడమే భవిష్యత్ లక్ష్యంగా పెట్టుకున్నామని స్టిల్ బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ నీలం అగర్వాల్ తెలిపారు. ఫెర్నాండేజ్ హాస్పిటల్, ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, స్టిల్ బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు రోజుల సదస్సును శుక్రవారం సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. డాక్టర్ నీలం మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇలాంటి సమస్యలు లేవని, భారతదేశంలోనే ప్రతి వెయ్యి మందిలో 13 మంది పిల్లలు పుట్టుక సమయంలోనే మరణిస్తున్నారని, కొందరు గర్భంలోనే చనిపోతున్నారన్నారు. గర్భిణికి ప్రసవం సమయంలో హైబీపీ, మధుమేహంతో పాటు అనేక కారణాలు ఉంటాయన్నారు. మృత శిశువు జననం కారణాలను విశ్లేషించేందుకు ఈ మూడు రోజుల సదస్సులో నిపుణులతో కలిసి చర్చిస్తామని, చివరి రోజు దీనిపై హైదరాబాద్ డిక్లరేషన్‌ను సిద్ధం చేస్తామన్నారు. 2030 నాటికి మృత శిశువు జననాల సంఖ్య తగ్గించాలన్న లక్ష్యంతో తమ సొసైటీ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి డాక్టర్ టమ్కిన్, డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం: ఎమ్మెల్యే సబితారెడ్డి



ఎమ్మెల్యే సబితారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డితో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పారెడ్డి ముఖేశ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఎమ్మెల్యే సబితారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పారెడ్డి ముఖేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తమ సొంత ప్రయోజనాలను చూసుకుంటుందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అక్రమ అరెస్టులు, బెదిరింపులకు బీఆర్ఎస్ నాయకులు లొంగరని అన్నారు. ఈ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నూతన అధ్యక్ష పదవి అప్పారెడ్డి ముఖేష్‌కు అప్పగించాలని డివిజన్ నాయకులు సబితారెడ్డి, పార్టీ ఇన్‌చారి కార్తీక్‌రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారని అన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్ : నేడు శంషాబాద్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా తెలిపారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు మధురానగర్ కాలనీ, శ్రీనివాసకాలనీ, ఆదర్శనగర్ కాలనీలలో.. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు హుడాకాలనీ, సిద్దాంతి, ఆర్బీనగర్, కోత్వాల్‌గూడలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

మైలార్‌దేవ్‌పల్లి : పహాడ్ ఫుడ్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు, ఐజీహెచ్ఎస్ ఇండస్ట్రియల్, మధుబన్ వాటర్ ట్యాంక్, శివాజీనగర్ ఫీడర్ పరిధిలో 12.30 నుంచి ఒంటి గంట వరకు, జల్‌పల్లి ఇండస్ట్రియల్ ఏరియా, శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి : శ్రీనివాస్‌రెడ్డి

హనుమాన్ దేవాలయ పనుల విషయమై కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 13: దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హనుమాన్ దేవాలయంలో అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు రూ. 25.5 లక్షలతో నిర్మించనున్న కల్యాణ మండపం పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అక్కెం కృష్ణయాదవ్, కాశమోని అనిల్‌ముదిరాజ్, రావుల భాస్కర్, నోముల శ్యామ్‌యాదవ్, నోముల ప్రకాశ్‌యాదవ్, గణేశ్‌ముదిరాజ్, దుర్గం రాజేశ్‌గౌడ్, దేవులపల్లి దాస్, చిన్న జంగయ్య, వెంకటరెడ్డి, సురేశ్, పండు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భారత్ మెషిన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించవలసిన పలు కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ శరత్‌చంద్ర వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డీఈఈ యాదయ్య, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

– బండ్లగూడ, సెప్టెంబర్ 13

మీలాద్ ఉన్ నబీని శాంతియుతంగా జరుపుకోవాలి

మీలాద్ ఉన్ నబీని ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ అన్నారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లింతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ర్యాలీలకు అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ విజయ్‌కుమార్, రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

– బండ్లగూడ, సెప్టెంబర్ 13

దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్

ఎంసీ ఎంటమాలజీ విభాగంతో కలిసి దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమం చేపట్టి నీరు నిలువ వున్నచోట దోమల మందు పిచ్‌కారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

– జూబ్లీహిల్స్, సెప్టెంబర్13

వాడవాడలా గణనాథులకు పూజలు

ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మేయర్ లతాప్రేమ్‌గౌడ్

బండ్లగూడ : ఆదర్శనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మేయర్ లతాప్రేమ్‌గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నగేశ్‌గౌడ్, చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కృష్ణచారి, బాలరాజ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి : వాడవాడలాప్రతిష్ఠించిన గణనాథుడికి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి నైవేద్యాలను సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో...

బలరామకృష్ణ భక్త భజన మండలి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠిచిన గణనాథుడికి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పూజల్లో అక్కెం కృష్ణయాదవ్, అనిల్‌ముదిరాజ్, భాస్కర్ పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో...

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

శంషాబాద్ రూరల్ : వెంకటేశ్వరకాలనీలో బంగారు మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ప్రభవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నేపు ప్రభుముదిరాజ్ పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ నగర్, చింతల్ బస్తీ తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన గణనాథుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులు

గణేశ్ నిమజ్జనోత్సవంలో పాల్గొన్న బండ్లగూడ శాంతినగర్ కాలనీ వాసులు శ్రీనివాస్, నగేశ్, అమర్‌సింగ్, వినాయకరావు తదితరులు. – బండ్లగూడ

వినాయకుడికి పూజలు చేసిన కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

శంషాబాద్ రూరల్ : మున్సిపాలిటీ వేంకటేశ్వర కాలనీలో వినాయకుడి పూజలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు, ప్రభుముదిరాజ్

హైదర్‌గూడ నేతాజీ యూత్ అసోసియేషన్ మండపంలోని గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు. – మైలార్‌దేవ్‌పల్లి

రహ్మత్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండపాలలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బస్తీ నాయకులు పాల్గొన్నారు. –జూబ్లీహిల్స్, సెప్టెంబర్13

నిత్యావసర సరుకులు పంపిణీ

లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునకు గురైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు గ్రామంలో 300 మంది వరద బాధిత కుటుంబాలకు రూ. 4 లక్షల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ రఘువీర్ ఒక ప్రకటనలో తెలిపారు. – ఖైరతాబాద్, సెప్టెంబర్ 13

ఓవర్ ఫ్లో సమస్యలపై దృష్టి పెట్టండి

శ్రీకృష్ణానగర్‌లో వాటర్ స్టాగ్నేషన్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ శంకర్ నాయక్

జూబ్లీహిల్స్,సెప్టెంబర్13 : వర్షాకాలంలో నాలాలు, డ్రైన్‌ల ఓవర్ ఫ్లో సమస్యలపై దృష్టి పెట్టాలని శేరిలింగంపల్లి సూపరింటెండెంట్ ఇంజినీర్ శంకర్‌నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ శ్రీకృష్ణానగర్‌లో పర్యటించి వాటర్ స్టాగ్నేషన్ పాయింట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్ కుమార్, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు పాల్గొన్నారు.

30న సచివాలయాన్ని ముట్టడిస్తాం

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 13 : వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన కమిటీని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న సచివాలయాన్ని ముట్టడిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మనువాద మాఫియా పాలకులు వర్గీకరణ పేరుతో దళిత జాతులను ధ్వంం చేయడానికి, రాజ్యాధికారం దక్కకుండా చేయడానికి కుట్ర చేస్తున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పుపై ఇప్పటికే వంద రివ్యూ పిటీషన్లు దాఖలు చేశారని, ఈ నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డి సర్కారు వర్గీకరణ కమిటీ వేయడం విచారకరమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల చర్యలను నిరసిస్తూ ప్రధాని, సీఎం దిష్టిబొమ్మలను దహనం చేయాలన్నారు. కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 30న నిర్వహించనున్న సచివాలయం ముట్టడికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వీఎల్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు జేఎన్ రావు, గవ్వల శ్రీకాంత్, పబ్బతి కృష్ణ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. అశోక్ పాల్గొన్నారు.